యువతకు ఉపాధి ఇచ్చాం..

- యువ సారధ్యానికి అవకాశం ఇస్తాం
- నాయకత్వంలోను యువతకు 66 శాతం అవకాశాలు కల్పిస్తాం
- కారుణ్య నియామకాలను పునరుద్ధరించిన ఘతన కేసీఆర్ దే
- కేసీఆర్ తో సింగరేణి కార్మికుల జీవితాల్లో వెలుగులు
- ఎమ్మెల్సీ కవితతో టీబీజీకేఎస్ నేతల భేటి
- ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చ

హైదరాబాద్, డిసెంబర్06(కెరటం ప్రతినిధి)

సింగరేణి సంస్థలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించామని, అదే స్ఫూర్తితో నాయకత్వ సారధ్యంలోనూ యువతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) గౌరవ అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. సింగరేణి ఎన్నికల నేపథ్యంలో టీబీజీకేఎస్ అధ్యక్షుడు బీ వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కింగర్ల మల్లయ్య బుధవారం నాడు హైదరాబాద్‌లో కవితని కలిసి అనుసరించాల్సిన వ్యూహాలు, సన్నద్ధత గురించి చర్చలు జరిపారు.

ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ... సింగరేణి కార్మికులు, ఉద్యోగుల్లో 50 శాతం ఉన్నారు కాబట్టి తమ యూనియన్‌లో యువ నాయకత్వానికి ప్రాధాన్యం ఇస్తామని, 66 శాతం వరకు నాయకత్వ బాధ్యతల్లో అవకాశాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. 1998లో ఆగిపోయిన కారుణ్య నియామకాలను 2018లో కేసీఆర్ తిరిగి పునరుద్ధరించి వేలాది మందిని నియమించారని పేర్కొన్నారు. జాతీయ సంఘాల కారణంగా 1998 వరకు కారుణ్య నియామకాలకు గండి పడిందని అన్నారు. కోల్ ఇండియా సంస్థలో సైతం లేని విధంగా కారుణ్య నియామకాల ద్వారా సింగరేణిలో మహిళలకు ఉద్యోగావకాశాలు కల్పించిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందని స్పష్టం చేశారు. సింగరేణిని కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందని నొక్కిచెప్పారు. సంస్థను లాభాలబాట పట్టించడానికి, సంస్థ ఎదుగుదలకు, కార్మికుల సంక్షేమానికి కేసీఆర్ ఎనలేని కృషి చేశారని, సింగరేణిని కష్టాల నుంచి కాపాడిన బీఆర్ఎస్ అనుబంధ సంఘం టీబీజీకేఎస్ ను ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. టీబీజీకేఎస్‌ను గెలిపించుకుంటేనే కార్మికులకు న్యాయం జరుగుతుందని, కార్మికుల పక్షాన నిలబడే ఏకైక సంఘం టీబీజీకేఎస్ అని తేల్చిచెప్పారు.

బీఆర్ఎస్ పార్టీ హయాంలో కేసీఆర్ దాదాపు 20 వేల డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చి యువతకు ఉపాధి కల్పించారని తెలిపారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా సింగరేణి సంస్థ నికర లాభాల్లో కార్మికులకు భారీ మొత్తంలో వాటాలను పంచారని గుర్తు చేశారు. 1999-2000లో లాభాల్లో కార్మికులకు కేవలం 10 శాతం వాటా ఉండేదని, తెలంగాణ ఏర్పడినప్పుడు 18 శాతంగా ఉండేదని, దాన్ని కేసీఆర్ 32 శాతానికి పెంచారని వివరించారు. తద్వారా కార్మికుల కుటుంబాలకు గణనీయమైన ఆర్థిక ప్రయోజనం లభించిందని తెలియజేశారు. ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 61కి పెంచామని, గతంలో సమ్మె చేస్తే సంస్థ జీతం ఇచ్చేది కాదని, తెలంగాణ ఉద్యమ సమయంలో 35 రోజుల పాటు సాగిన సకల జనుల సమ్మెలో పాల్గొన్న వారికి రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ పూర్తి జీతం ఇచ్చారని ప్రస్తావించారు.

కార్మికుల తల్లిదండ్రులకు కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్య సౌకర్యం కల్పించడం, క్వార్టర్స్ లో నివసించే వారు బేసిక్‌లో 1 శాతం సంస్థకు చెల్లించాలన్న నిబంధనను కేసీఆర్ రద్దు చేశారని, డిపెండెంట్ ఉద్యోగం వద్దనుకుంటే ఆ కుటుంబానికి రూ.25లక్షలు చెల్లించాలన్న నిర్ణయం, కార్మికులు మెడికల్ అన్ ఫిట్ అయితే వేతన రక్షణ కల్పించడం, సొంత ఇల్లు నిర్మించుకునే వారికి రూ. 10 లక్షల వరకు సంస్థనే వడ్డీ భరించడం, ఐఐటీ, ఐఐఎం వంటి సంస్థల్లో చదువుకునే కార్మికుల పిల్లలకు ఫీజు రియంబర్స్ మెంట్ వంటి విప్లవాత్మకమైన కార్మిక సంక్షేమ నిర్ణయాలను కేసీఆర్ తీసుకున్నారని కవిత గారు వివరించారు.

సింగరేణి దినోత్సవ వేడుకల

నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష

సింగరేణి, డిసెంబర్06(కెరటం ప్రతినిధి)

సింగరేణి ప్రధాన కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు బుధవారం కార్పొరేట్ పరిధిలోని అధికారులతో ఈ నెల 23న కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నందు నిర్వహించే సింగరేణి దినోత్సవ ప్రధాన వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి కే.బసవయ్య చర్చించారు. ఈ సంధర్భముగా ఈ నెల 23 నాడు కార్పోరేట్ పరిధిలోని డిపార్ట్మెంట్స్ వారు సింగరేణి దినోత్సవ వేడుకల సంధర్భముగా ప్రకాశం స్టేడియం నందు ఏర్పాటు చేయబోయే స్టాల్స్, ఇతర ఏర్పాట్ల గురించి డిపార్ట్మెంట్ల వారీగా చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమలో జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి కే.బసవయ్యతో పాటు జిఎం(సివిల్) టి.సూర్యనారాయణ, సూపర్ బజార్ ఎండి పి.సామ్యూల్ సుధాకర్, ఏజిఎం (పర్సనల్) కే.శ్రీనివాసరావు, డిజిఎం(సివిల్) రాజ శేఖర్, డిజిఎం(ఈ అండ్ ఎం) మెయిన్ వర్క్ షాప్ పి.రాజీవ్ కుమార్, డిజిఎం(ఈ అండ్ ఎం) సేఫ్టీ వి.సోమయాజులు, డిజిఎం (ఎక్స్ప్లొరేషన్) ఎం.రాజ్ కుమార్, ఎం.చంద్ర మౌళి, డిజిఎం (పర్సనల్) వైవిఎల్. వరప్రసాద్, డిజిఎం (ఎన్విరాన్మెంట్) ఏ.కృష్ణ మోహన్, ఏసిఎంఓ విక్టర్ వందనం, ఈఈ(ఈ అండ్ ఎం) సోలార్ పి.విజయ్ ప్రసాద్, మైన్స్ రెస్క్యూ స్టేషన్ ఇంచార్జ్ బి.అనంతరామయ్య, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సైన్, అడిషనల్ మేనేజర్ (ఎన్విరాన్మెంట్) పి.రవి కిరణ్, డివై. ఎస్ఈ (సివిల్) ఏ.రవి కుమార్, ఫైనాన్స్ మేనేజర్ పి.రాజేశ్వరరావు, పిఎం సిహెచ్. అశోక్ కుమార్, సీనియర్ పిఓలు జికే.కిరణ్ కుమార్, టి.శ్రీనివాసరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

అంసెబ్లీ ఎన్నికల్లో ప్రజా

తీర్పును గౌరవిస్తున్నాం..

- రాబోయే యూనియన్ ఎన్నికలలో గులాబి జెండా ఎగురవేస్తాం..
- నాయకులందరు ఐక్యమత్యంతో పనిచేయాలి
- టిబిజికేయస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్
- రామవరం ఆఫీసు నందు సంఘం ముఖ్య నాయకుల సమావేశం

రామవరం, డిసెంబర్06(కెరటం ప్రతినిధి)

అంసెబ్లీ ఎన్నికల్లో ప్రజా తీర్పును గౌరవిస్తున్నామని, రాబోయే యూనియన్ ఎన్నికలలో గులాబీ జెండా ఎగురవేస్తామని, అందుకు నాయకులందరు ఐక్యమత్యంతో పనిచేయాలని టిబిజికేయస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ అన్నారు. రామవరం టీబీజీకేయస్ ఆఫీసు నందు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ముఖ్య నాయకుల సమావేశం టిబిజికేయస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రజాక్ మాట్లాడుతూ గత నెల 30న సార్వత్రిక ఎన్నికల్లో భద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ అభ్యర్థిలు గెలుపునకు శాయ శక్తులా కృషి చేయటం జరిగిందని, ఈ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన ప్రజా తీర్పును గౌరవిస్తున్నామన్నారు. రాబోయే యూనియన్ ఎన్నికలలో తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘం గట్టి పోటీనిస్తూ కొత్తగూడెం ఏరియాలో గులాబీ జెండా ఎగరేల, నాయకులందరు ఐక్యమత్యంతో పనిచేసి యూనియన్ గెలుపొందెల కృషి చేయాలని తెలియజేశారు. అలాగే బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారికి నివాళులర్పిస్తూ మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో 11మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ, రీజనల్ సెక్రెటరీ కూసన వీరభద్రం, గోపు కుమార్ స్వామి, బుటిక రాజేశ్వరరావు, ఫిట్ కార్యదర్శిలు చిలక రాజయ్య, ఎస్కే గౌస్,చెరిపల్లి నాగరా జు, ఎం.డి సత్తార్ పాష,కే. నట్రాజ్, సెంట్రల్ కమిటీ మెంబర్ జల్లి కిరణ్, నాయకులు పోశం శ్రీనివాస్, సవీర్, తిరుపతి, వేణుగోపాల్, నాయకులు, కార్యకర్తలు, మిత్రులు శ్రేయోభిలాషు లు.తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.